క్లుప్తంగా

ముస్లింల సంక్షేమానికి కట్టుబడ్డ సీఎం జగన్



సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

తిరుపతి కల్చరల్: ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామని ప్రకటించి ముస్లింల సంక్షేమానికి కట్టుబడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ముస్లిం మైనారిటీ నేతలు ఎస్‌కే బాబు, ఎస్.ఖాదర్‌బాషా స్పష్టం చేశారు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడుతూ వారి ఆదరణకు సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంపై ఆదివారం గాలివీధిలోని షాదీ మహల్‌లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తామని బాహాటంగా బీజేపీ నేతలు ప్రకటించారన్నారు. బీజేపీ ముస్లింలపై ఇంతటి వివక్ష చూపుతున్నా ఎన్‌డీఏతో కొనసాగుతూ చంద్రబాబు మైనారిటీలపై దొంగ ప్రేమ కురిపిస్తున్నారని విమర్శించారు. ఎన్‌ఆర్‌సీ, సీఏఏ అంశాల్లో మైనారిటీలకు అండగా ఉంటామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఆయన్ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడం ముస్లిం మైనారిటీల బాధ్యత అని తెలిపారు.

దళిత యువకుడిపై నారావారి దాడి

– అడ్డొచ్చిన వైఎస్‌ఆర్ సీపీ నాయకుడిని చితకబాదిన వైనం

చంద్రగిరి: 'మా గ్రామంలోకి వచ్చి వైఎస్‌ఆర్ సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసేంత ధైర్యం ఎలా వచ్చిందిరా' అంటూ దళిత యువకుడిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తమ్ముడి కొడుకు నారా గిరీష్, ఆ పార్టీకి చెందిన అగ్రవర్ణాలవారు దాడికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి మండల పరిధిలోని కొటాల పంచాయతీ అనంతగురప్పగారిపల్లి(ఏజీ పల్లి) చోటు చేసుకుంది. బాధితుడి వివరాల మేరకు కొటాల హరిజనవాడకు చెందిన చంద్రశేఖర్ వైఎస్‌ఆర్ సీపీ నాయకులతో కలసి ఆదివారం రాత్రి ఏజీ పల్లిలో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో మరో గ్రామంలో నారా రామ్మూర్తి నాయుడి కుమారుడు నారా గిరీష్, టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ సమయంలో ఏజీ పల్లిలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారా గిరీష్, టీడీపీ నాయకులు మూకుమ్మడిగా వారి వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న చంద్రశేఖర్ వద్దకు టీడీపీ నాయకులు హేమాంబరధరరావు, ముఖేష్, మునిశేఖర్, నారా గిరీష్ చేరుకుని, తమ గ్రామంలోకి వచ్చి ప్రచారం చేసే ధైర్యం ఎక్కడిదిరా అంటూ కులం పేరుతో దూషణలకు దిగారు. అక్కడితో ఊరుకోకుండా దళిత యువకుడిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. యువకుడిపై దాడి జరగడంతో వైఎస్‌ఆర్ సీపీ నాయకుడు మేడసాని ప్రవీణ్‌కుమార్‌నాయుడు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన టీడీపీ నాయకులు దళిత యువకుడితోపాటు ప్రవీణ్ కుమార్‌నాయుడిపై పిడిగుద్దులు కురిపించారు. అతని చొక్కా చించేశారు. వైఎస్‌ఆర్ సీపీ జెండాలను ధ్వంసం చేశారు. తమను వదిలేయమని ఎంత ప్రాధేయపడినా వినిపించుకోకుండా రాళ్లతో దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మరోసారి తమ గ్రామంలోకి వస్తే చంపేస్తామంటూ కులం పేరుతో పత్రికల్లో రాయలేని విధంగా దూషించారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి అడుగూ.. తిరుపతి అభివృద్ధి కోసమే..

- యువతకు తిరుపతిలోనే ఉద్యోగాలు కల్పించేలా ఐటీ కంపెనీలు తీసుకొస్తా
- దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చుదిద్దుతా
- యువతరాన్ని ఆశీర్వదించండి.. తరతరాలు చెప్పుకునేలా అభివృద్ధి చేస్తాం
- తిరుపతి జీవకోనలో ఉత్సాహంగా భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం



యువనేతతో విద్యార్థినుల సెల్ఫీ

భూమన అభినయ్ ప్రచారంతో జనసంద్రమైన జీవకోన వీధులు

తిరుపతి మంగళం: తన ప్రతి అడుగు తిరుపతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమేనని వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. ఆదివారం తిరుపతి జీవకోనలో రాజీవ్‌గాంధీ కాలనీ, సత్యనారాయణపురం, శివజ్యోతినగర్, క్రాంతినగర్ మీదుగా జీవకోన ప్రాంతాల్లో భారీ జన సందోహం వెంట రాగా భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా స్థానిక ప్రజలు, మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. పిల్లలు, విద్యా ర్థులు, స్థానిక ప్రజలు సైతం అభినయ్‌తో సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు. ఎన్నికల కరపత్రాలను స్థానిక ప్రజలకు పంచారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా సంక్షేమ పథకాలను అందించి ఇతర రాష్ట్రాలకే ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలో జగనన్నను, తిరుపతిలో తాను వంటి యువనాయకత్వాన్ని ఆశీర్వదిస్తే తరతరాలు చెప్పుకునేలా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరాన్ని దేశంలోనే ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇప్పటికే గత రెండేళ్లల్లోనే 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 22ఎ రద్దుతో వేలకుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపామని సగర్వంగా చెప్పారు. తిరుపతిలోనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీ కంపెనీలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు తన తండ్రి భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉద్యోగుల దశాబ్దాల కలగా ఉన్న వారి ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించారన్నారు. టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు పెంచితే దానిపైనా టీడీపీ, జనసేన కూటమి వక్రీకరించి మాట్లాడడం బాధాకరమన్నారు. తమ కుటుంబంపై విమర్శలు, ఆరోపణలు చేసి బురదజల్లడం తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేస్తారో చెప్పకపోవడం వారి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. కూటమి అభ్యర్థికి తిరుపతిలో ప్రజా మద్దతు లేకే తమ పార్టీ కార్పొరేటర్లకు వలవేసి ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో ఎన్ని కాలనీలు ఉన్నాయి, ప్రజల సమస్యలేమిటో తెలుసా అని ప్రశ్నించారు. తిరుపతిలోనే పుట్టి పెరిగిన మీ బిడ్డగా ప్రతి సందు, ప్రతి సమస్య తెలిసిన వాడిగా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి ప్రజలంతా తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోటేశ్వరమ్మ, డాక్టర్ అనీష్‌రాయల్, తిరుపతి మునిరామిరెడ్డి, నాయకులు సురేంద్రరెడ్డి, పందలూరి ప్రసాద్, తలారి రాజేంద్ర, రెడ్డప్పరెడ్డి, రమణమ్మ, ధనశేఖర్, టైలర్ రాజేంద్ర, కోటి, రమణ, మహబూబ్‌బాషా, చిరంజీవి, పుష్పచౌదరి, ఆటోప్రసాద్, కిరణ్, శారద, భాగ్యమ్మ, కవితమ్మ పాల్గొన్నారు.









తిరుపతి జీవకోనలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌కి హారతులు పడుతున్న మహిళలు, అభినయ్‌తో ఆత్మీయత పంచుకుంటున్న వృద్ధురాలు, కారుపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తున్న భూమన అభినయ్, విజయోస్తు అంటూ అవ్వ ఆశీర్వాదం

ఎదవలంతా కూటమి వైపు... యాదవులంతా జగనన్న వైపు

- టీడీపీ నుంచి వైఎస్‌ఆర్ సీపీలో చేరిన నరసింహ యాదవ్ బావమరిది వెంకటేష్ యాదవ్
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: ప్రజా సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకునే ఎదవలంతా కూటమి వైపు ఉంటే ప్రజా సంక్షేమమే పరమావధిగా శ్రమించే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు యాదవులు ఉన్నారని మాజీ తుడా చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు నరసింహయాదవ్ బావమరిది గాదల వెంకటేష్‌యాదవ్ అన్నారు. టీడీపీలో బీసీల సంక్షేమం ఆనాటి ఎన్‌టీఆర్‌తోనే పోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో జగనన్న అధికారంలోకి వచ్చాకే బీసీలకు పెద్దపీట వేశారన్నారు. అందుకే రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో కరుణన్న, అభినయ్‌లు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తిరుపతి 32, 33వ వార్డుల్లో టీడీపీ నుంచి 108 మంది యాదవులు వైఎస్‌ఆర్ సీపీలో చేరామన్నారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం టీడీపీ నాయకుడు గాదల వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గాదల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి నగర తొలి మహిళా మేయర్ పదవి, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి, తిరుపతి టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవులను యాదవులకు కల్పించిన ఉన్నత స్థానాన్ని కల్పించిన ఘనత కరుణాకరరెడ్డికే దక్కుతుందన్నారు. తిరుమలలో సన్నిధిగొల్లను పడగొట్టాలని చూసిన ద్రోహి చంద్రబాబు అన్నారు. అయితే అధికారంలోకి రాగానే సన్నిధిగొల్లని మరింత అభివృద్ధి చేసిన ఘనత జగనన్నదన్నారు. పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, లక్ష్మీ వెంకటేష్, పార్టీలో చేరిన యాదవులు కృష్ణాయాదవ్, హరియాదవ్, హిమాయాదవ్, సాయికుమార్‌యాదవ్, హర్షయాదవ్, శేషుయాదవ్, తరుణ్‌యాదవ్, వినోద్‌యాదవ్, వెంకటసాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరు పరిశీలన

తిరుపతి సిటీ: ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఏర్పాటు చేసిన ఇంటీరియల్ స్ట్రాంగ్ రూమ్‌లో జరగుతున్న చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ఆదివారం పరిశీలించారు.

అభివృద్ధే అభినయ్ అభిమతం



47, 50వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభినయ్ సతీమణి భూమన మోనీష

- భర్త గెలుపు కోసం భూమన మోనీష విస్తృత ప్రచారం

తిరుపతి మంగళం: నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధే అభిమతంగా తన భర్త భూమన అభినయ్ ప్రజాసేవకే అంకితమయ్యారని ఆయన సతీమణి భూమన మోనీష తెలిపారు. తిరుపతి 47, 50వ డివిజన్లలో ఆదివారం భూమన అభినయ్ గెలుపు కోసం ఆయన సతీమణి మోనీష, అత్త నీరజ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో వారు ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, తిరుపతి అభివృద్ధే అభిమతంగా అహర్నిశలు శ్రమిస్తున్న అభినయ్‌ను తిరుపతి ప్రజలంతా ఆదరించి ఆశీర్వదించాలని వారు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాడన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్పొరేటర్లు కోటేశ్వరమ్మ, బోకం అనీల్‌కుమార్, పార్టీ నాయకులు తలారి రాజేంద్ర, సురేంద్రరెడ్డి, కోటి, రమణ, కుప్పయ్య, చెంగల్రాయులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకై ఉద్యమించిన చరిత్ర నాది...

- నా ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తా
- ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే దూరం
- ప్రజా సంక్షేమం, అభివృద్ధే అభిమతంగా పని చేస్తాం
- కూటమి బురద పురుగుల మాటలు బాధిస్తున్నాయి
- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి వెల్లడి



హాజరైన బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: చిన్నతనం నుంచి సమాజ చింతన, బాధ్యతాయుత ప్రవర్తనతో పెరిగి సమాజ శ్రేయస్సు కోసం ఉద్యమించిన చరిత్ర తన జీవితమని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మహనీయుడు చెంచయ్య జీవితం స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చినవాడినన్నారు. నా ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తానని తెలిపారు. ఆదివారం రాత్రి భీమాస్ రెసిడెన్సీలో బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ నమ్మిన జనం కోసం, జీవితమిచ్చిన ఊరు కోసం నిస్వార్థంగా సేవలు చేస్తున్నామన్నారు. అయితే అధికారం కోసం అర్రులు చాస్తూ అతి దుర్మార్గ వ్యవహార శైలితో నేడు కూటమి నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. తిరుపతి పదాన్ని కూడా ఉచ్ఛరించలేని వారు నగరం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి బురద పురుగుల మాటలు బాధిస్తున్నాయని వాపోయారు. టీటీడీ చైర్మన్‌గా ఉద్యోగులకు జీతాలు పెంచానన్నారు. ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా వెయ్యి కోట్ల విలువ చేసే పంగులూరి సీతమ్మ భూములను కబ్జా కాకుండా పరిరక్షించానన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లోనున్న టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించానన్నారు. ఇదంతా సమాజంపై ఉన్న బాధ్యత ఉండే వ్యక్తిగా చేశానని తెలిపారు. నాలుగు సార్లు కరోనా వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందానన్నారు. కరోనా రక్కసి కోరలతో 128 మంది మృతి చెందితే కుటుంబ సభ్యుల దరి చేరకున్నా ఆ మృతదేహాలకు దహనక్రియలు చేశామని తెలిపారు. అంతేకాక తిరుపతిలో రోడ్లు నిర్మించి వాటికి శ్రీవారికి అనన్య సేవలు అందించిన మహానుభావుల పేర్లను పెట్టి వారి చరిత్ర భావితరాలకు అవగతమయ్యేలా కృషి చేశామన్నారు. గొప్ప ఆలోచనా పరుడైన అభినయ్‌రెడ్డి తన కొడుకుగా ఉండడం గర్వకారణమన్నారు. అభివృద్ధి చేసింది నిజమైతేనే అభినయ్‌కి, గురుమూర్తికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సమాజంలో ఎంతో విజ్ఞులు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులని, మీరు కోరిన ఆచరణ సాధ్యమైన కోరికలను భగవంతుడి సాక్షిగా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. ఎంపీ డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ డెప్యూటీ మేయర్‌గా భూమన అభినయ్‌రెడ్డి అభివృద్ధి పరుగులు పెట్టించి తిరుపతి పరపతి పెంచారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ.300 కోట్లతో రైల్వేస్టేషన్, రూ.500 కోట్లతో తిరుపతి బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దీనికి ముందు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ సామాజిక వర్గ ప్రతినిధులు సీఆర్‌కే శేషగిరిరావు, బాలాజీ, భీమాస్ అశోక్, పెరుమాళ్, జక్కా సుబ్బరాజు, రామనాథ్, మోహన్‌రాజు, శాంతీలాల్, ఓంప్రకాష్, రాజేంద్రప్రసాద్, రుద్రరాజు శ్రీదేవి మాట్లాడుతూ అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్న నాయకులు భూమన అభినయ్‌రెడ్డి, డాక్టర్ గురుమూర్తి అని తెలిపారు. అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై త్వరితగతిన పరిష్కార మార్గం చూపే నైజం భూమన కుటుంబానికే దక్కుతుందన్నారు. నాన్ లోకల్‌తో ఒరిగేది శూన్యమేనన్నారు.



వినమ్రంగా నస్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తి

సాదర స్వాగతం



తిరుపతిలోని ఐదో వార్డులో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి స్వాగతం పలుకుతున్న విజయరాయల్ కుటుంబ సభ్యులు

అవస్థల పోస్టల్ బ్యాలెట్

- చంద్రగిరి ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మౌలిక వసతుల లేమి
- రాత్రి 8.55 వరకు సాగిన ఓటింగ్
- మొదటి రోజు 60.5 శాతం పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న 2091 మంది ఉద్యోగులు



ఓటు వేసేందుకు గంటల తరబడి నిలబడి ఉన్న ఉద్యోగులు

తిరుపతి రూరల్: ఎన్నికల అధికారుల మధ్య సమన్వయ లోపం... మౌలిక వసతుల కల్పనలో వైఫల్యం... ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం 3448 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

మౌలిక వసతుల కల్పనలో ఆర్‌ఓ నిర్లక్ష్యం

పద్మావతి మహిళా వర్సిటీ హ్యూమానిటీస్ బిల్డింగ్‌లో మొత్తం ఆరు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. వందలాది మంది ఉద్యోగులు ఉదయం 9.30 గంటలకే పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఎక్కడా బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. తాగునీటి వసతి సైతం కల్పించలేదు. ఆర్‌ఓకు, పోలీసులకు మధ్య సమన్వయ లోపం కారణంగా ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎర్రటి ఎండలో గంటల తరబడి ఓటింగ్‌కు వచ్చిన ఉద్యోగులను నిలబెట్టారు. ఎన్నికల అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఉద్యోగులు మండిపడ్డారు. రెండు, మూడు గంటలపాటు ఓటు కోసం వేచి ఉండాల్సి రావడంతో ఆర్‌ఓను, పోలీసులను నిలదీశారు. ఆర్‌ఓకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యోగుల ఆందోళనతో ఆర్‌ఓ దిగివచ్చారు. అదనంగా టెంట్‌ను తెప్పించి, దాని కింద ఉద్యోగులకు కుర్చీలను వేయించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సైతం చాలా ఆలస్యంగా కొనసాగింది.

12 గంటలపాటు పోలింగ్

ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ దాదాపు 12 గంటల పాటు కొనసాగి రాత్రి 8.55కు ముగిసింది. మొత్తం 3,448 మంది ఓటర్లకు 2,091 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 60.5 శాతం పోలింగ్ నమోదైంది. మిగిలిన వారు సోమవారం కూడా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.

క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్య అభ్యసించాలి

తిరుపతి కల్చరల్: క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్య చదివితేనే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన తిరుపతి ప్రెస్‌క్లబ్ సభ్యుల పిల్లలకు ఆదివారం ప్రతిభ పురస్కారాలను అందజేశారు. మొత్తం 24 మంది విద్యార్థులకు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఈ పురస్కారాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని ఆయన పంచుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రెస్‌క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకునేందుకు అనునిత్యం శ్రమించాలని సూచించారు. గడిచిన రెండేళ్లుగా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నగదు ప్రతిభ పురస్కారాలను అందజేసి అభినందించారు. నగదు ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంను ప్రెస్‌క్లబ్ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. ప్రెస్‌క్లబ్ ఈసీ మెంబర్స్ సంజీవ సునీల్ , మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, బాలచంద్ర

క్లుప్తంగా

ఈవీఎంల పనితీరు పరిశీలన



వెటర్నరీలో కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి సిటీ: ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఏర్పాటు చేసిన ఇంటీరియల్ స్ట్రాంగ్ రూమ్‌లో జరగుతున్న చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో భెల్ కంపెనీ ఇంజినీర్లు, సిబ్బంది ఈవీఎంల బ్యాలెట్ యూనిట్‌కి ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను సెట్ చేసే ప్రక్రియ పై ఎన్నికల అధికారి అధికారులతో చర్చించారు.

ప్రియుడి ఇంటి ముందు బాధితురాలి ఆందోళన



ప్రియుడి ఇంటి ముందు కుటుంబ సభ్యులతో బైఠాయించిన గ్రీష్మ

పాకాల: ఇద్దరూ కలసి చదువుకున్నారు.. సచివాలయంలో ఉద్యోగాలు కూడా సంపాదించారు. ఆపై ప్రేమలో పడ్డారు. అన్నీ కానిచ్చాక కులం పేరుతో ఇంటిలో పెద్దవాళ్లు ఒప్పుకోలేదని ప్రియురాలిని వదిలించుకున్నాడో ప్రబుద్ధుడు. ఆదివారం బాధితురాలు తన కుటుంబ సభ్యులతో కలసి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించింది. ఆమె తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా ఐరాల మండలం రత్నగిరి గ్రామానికి చెందిన గ్రీష్మ, తిరుపతి జిల్లా పాకాల మండలం పాలినేనివారిపల్లి గ్రామానికి చెందిన మున్నా ముస్తాక్ ఇద్దరూ ఐరాల మండలంలో వేర్వేరు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్నారు. ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. అంతే కాకుండా గర్భవతిని చేసి, గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ కూడా చేయించాడని పేర్కొంది. ఇదే విషయాన్ని గతంలో దిశ పోలీస్ స్టేషన్‌లో, కాణిపాకం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, సరైన న్యాయం జరగలేదని బాధితురాలు కన్నీరు పెట్టుకుంది. కేవలం తాను ఎస్సీ కులానికి చెందిన అమ్మాయి కావడంతోనే తనని వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నాడని వివరించింది. తనకు న్యాయం జరిగే వరకు ప్రియుడి ఇంటి ముందు నుంచి లేవనని, తన కుటుంబ సభ్యులతో కలసి న్యాయ పోరాటం చేస్తానని పేర్కొంది. అబ్బాయి కుటుంబ సభ్యులు ఇంటికి గడి పెట్టుకుని లోపలే ఉన్నారు. మున్నా ముస్తాక్ మాత్రం ప్రస్తుతం అందుబాటులో లేరని తెలిపింది. స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

దళిత యువకుడిపై నారావారి దాడి

– అడ్డొచ్చిన వైఎస్ఆర్ సీపీ నాయకుడిని చితకబాదిన వైనం

చంద్రగిరి: 'మా గ్రామంలోకి వచ్చి వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసేంత ధైర్యం ఎలా వచ్చిందిరా' అంటూ దళిత యువకుడిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తమ్ముడి కొడుకు నారా గిరీష్, ఆ పార్టీకి చెందిన అగ్రవర్ణాలవారు దాడికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి చంద్రగిరి మండల పరిధిలోని కొటాల పంచాయతీ అనంతగుర్రప్పగారిపల్లి(ఏజీ పల్లి) చోటు చేసుకుంది. బాధితుడి వివరాల మేరకు కొటాల హరిజనవాడకు చెందిన చంద్రశేఖర్ వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలసి ఆదివారం రాత్రి ఏజీ పల్లిలో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో మరో గ్రామంలో నారా రామ్మూర్తి నాయుడి కుమారుడు నారా గిరీష్, టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ సమయంలో ఏజీ పల్లిలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారా గిరీష్, టీడీపీ నాయకులు మూకుమ్మడిగా వారి వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న చంద్రశేఖర్ వద్దకు టీడీపీ నాయకులు హేమాంబరధరరావు, ముఖేష్, మునిశేఖర్, నారా గిరీష్ చేరుకుని, తమ గ్రామంలోకి వచ్చి ప్రచారం చేసే ధైర్యం ఎక్కడిదిరా అంటూ కులం పేరుతో దూషణలకు దిగారు. అక్కడితో ఊరుకోకుండా దళిత యువకుడిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. యువకుడిపై దాడి జరగడంతో వైఎస్ఆర్ సీపీ నాయకుడు మేడసాని ప్రవీణ్‌కుమార్‌నాయుడు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన టీడీపీ నాయకులు దళిత యువకుడితోపాటు ప్రవీణ్‌కుమార్‌నాయుడిపై పిడిగుద్దులు కురిపించారు. అతని చొక్కా చించేశారు. వైఎస్ఆర్ సీపీ జెండాలను లాక్కుని ధ్వంసం చేశారు. తమను కొట్టొద్దని, వదిలేయమని ఎంత ప్రాధేయపడినా వినిపించుకోకుండా రాళ్లతో కూడా దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మరోసారి తమ గ్రామంలోకి వస్తే చంపేస్తామంటూ కులం పేరుతో పత్రికల్లో రాయలేని విధంగా దూషించారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చంద్రగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్‌ర్యాలీలో యువత జోష్





సాయినగర్‌లో హారతులిస్తున్న మహిళలకు వినమ్ర నమస్సుమాంజలి



ఐటీ విభాగం బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

జగనన్నతోనే యువతకు ఉజ్వల భవిత

- సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో విప్లవాత్మక మార్పులు
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి... మంచిని గెలిపించండి
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- వైఎస్ఆర్ సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

తిరుపతి రూరల్: సీఎం జగనన్నతోనే యువతకు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సచివాలయం, వలంటర్ వ్యవస్థలతో పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. వైఎస్ఆర్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల నుంచి లింగేశ్వరనగర్, శ్రీనివాసపురం, పద్మావతీపురం మీదుగా తిరుచానూరు సర్కిల్ వరకు సాగిన ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఐటీ విభాగానికి చెందిన యువత ఘనంగా స్వాగతం పలికారు. సాయి నగర్ పంచాయతీలో మహిళలు హారతులు పట్టారు. యువతను ఉద్దేశించి బహిరంగ సమావేశంలో మోహిత్‌రెడ్డి మాట్లాడారు. ఐదేళ్ల కాలంలో దేశంలో ఎక్కడా జరగనంతగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి సాధించిందన్నారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి నోచుకుందన్నారు. ప్రస్తుత ఎన్నికలు మన తలరాతలను మార్చేవిగా అభివర్ణించారు. ప్రజలు ఆలోచించి మంచి చేసే వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కోరారు.

కళ్లున్నా కబోదులు ప్రతిపక్షాలు

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ప్రతి పల్లెలోనూ కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అయితే కళ్లున్న కబోదులుగా ప్రతిపక్షాలు స్వార్థ రాజకీయాల కోసం విమర్శలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేశామన్నారు. యువతను అసత్య హామీలతో బురిడీ కొట్టించే మోసపూరిత టీడీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని వైఎస్ఆర్ సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ పోసింరెడ్డి ఆరోపించారు. ఐటీ రంగంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేందుకు సీఎం జగనన్న కృషి చేశారన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఐటీ విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర నిర్వాహకులు కుమార స్వామి రెడ్డి, రోసిరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకుడు శశిధర్‌రెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



ఉత్సాహంగా బైక్‌ర్యాలీ

అవస్థల పోస్టల్ బ్యాలెట్

- చంద్రగిరి ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మౌలిక వసతుల లేమి
- రాత్రి 8.55 వరకు సాగిన ఓటింగ్
- మొదటి రోజు 60.5 శాతం పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న 2091 మంది ఉద్యోగులు

తిరుపతి రూరల్: ఎన్నికల అధికారుల మధ్య సమన్వయ లోపం... మౌలిక వసతుల కల్పనలో వైఫల్యం... ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం 3448 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

మౌలిక వసతుల కల్పనలో ఆర్‌ఓ నిర్లక్ష్యం

పద్మావతి మహిళా వర్సిటీ హ్యూమానిటీస్ బిల్డింగ్‌లో మొత్తం ఆరు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. వందలాది మంది ఉద్యోగులు ఉదయం 9.30 గంటలకే పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఎక్కడా బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. తాగునీటి వసతి సైతం కల్పించలేదు. ఆర్‌ఓకు, పోలీసులకు మధ్య సమన్వయ లోపం కారణంగా ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎర్రటి ఎండలో గంటల తరబడి ఓటింగ్‌కు వచ్చిన ఉద్యోగులను నిలబెట్టారు. ఎన్నికల అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఉద్యోగులు మండిపడ్డారు. రెండు, మూడు గంటలపాటు ఓటు కోసం వేచి ఉండాల్సి రావడంతో ఆర్‌ఓను, పోలీసులను నిలదీశారు. ఆర్‌ఓకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యోగుల ఆందోళనతో ఆర్‌ఓ దిగివచ్చారు. అదనంగా టెంట్‌ను తెప్పించి, దాని కింద ఉద్యోగులకు కుర్చీలను వేయించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సైతం చాలా ఆలస్యంగా కొనసాగింది.



పద్మావతి వర్సిటీ హ్యూమానిటీస్ బ్లాక్‌-1లో ఓటు వేసేందుకు కిక్కిరిసిన ఉద్యోగులు



క్యూలో వేచి ఉన్న మహిళా ఉద్యోగులు

12 గంటలపాటు పోలింగ్

ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ దాదాపు 12 గంటలపాటు కొనసాగి రాత్రి 8.55కు ముగిసింది. మొత్తం 3,448 మంది ఓటర్లకు 2,091 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 60.5 శాతం పోలింగ్ నమోదైంది. మిగిలిన వారు సోమవారం కూడా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి.. మోహిత్‌రెడ్డిని గెలిపించండి



ఓటేరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు

-ఓటేరు పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మి ఇంటింటి ప్రచారం

తిరుపతి రూరల్: కష్టం వచ్చినా.. పండుగ వచ్చినా.. ఆనందం వచ్చినా.. ఆపదలో ఉన్నా.. నేనున్నాను అంటూ అడగకనే అన్నీ ముందుండి సాయం చేసే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బిడ్డ మోహిత్‌రెడ్డిని పెద్ద మనస్సుతో ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి కోరారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం ఓటేరు పంచాయతీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమం, చేసిన అభివృద్ధిని వివరించారు. తండ్రికి తగ్గ తనయుడిగా జనం ముందుకు వచ్చిన మోహిత్‌రెడ్డిని ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దలపై గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు రావడం అభినందనీయమంటూ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మోహిత్‌రెడ్డికి మద్దతు తెలిపారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పంచాయతీని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ చంద్రమౌళి, రాజా, సుబ్రమణ్యం, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి చేసిన మేలును మరువలేం



హాజరైన మాజీ సైనిక ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు



మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: కష్టకాలంలో ఆదుకోవడమే కాకుండా, నిరంతరం మాజీ సైనికులకు అండగా ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలును మరవలేమని మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలోని విద్యా నగర్ కాలనీలో మాజీ సైనిక ఉద్యోగులు, కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తమ సంఘానికి వెన్నుదన్నుగా ఉన్న చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో మోహిత్‌రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశానికి విచ్చేసిన మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆపదలో, పండుగల సందర్భాలలో ప్రజలకు అండగా నిలవడం చెవిరెడ్డి కుటుంబానికి మాత్రమే సాధ్యమన్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వరుస సంఖ్య - 1 లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సైనిక ఉద్యోగులు కూడా తప్పక తామంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, నల్లందుల సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.ఆర్.రెడ్డి, సెక్రటరీ మోహన్‌రెడ్డి, మాజీ వైమానిక దళం ఉద్యోగి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు

రామచంద్రాపురం: మండలంలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధిని చూసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీలోని నెమళ్లగుంటపల్లి, అనుప్పల్లి, అనుప్పల్లి హరిజనవాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని, జగనన్న ముఖ్యమంత్రి అయితేనే అందరికీ మంచి జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. సర్పంచ్ గోవర్ధన్, నాయకులు దేవరాజులరెడ్డి, శంకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మార్కండేయరెడ్డి, చెంగారెడ్డి, బాబురెడ్డి, రమేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, క్రిష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊరూరా ప్రచార హోరు



పేరూరులో సర్పంచ్ దామినేటి కేశవులు ప్రచారం

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలిపించాలని ఊరూరా పార్టీ శ్రేణులు చేస్తున్న ప్రచారం జోరుగా సాగుతోంది. నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతున్నారు. గత పాలనకు, జగన్ పాలనకు తేడా గమనించాలని కోరుతున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, వరదల వంటి విపత్తుల్లోనూ అండగా ఉంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించి జగనన్నకు పట్టం కట్టాలని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నెరవేర్చని వాగ్దానాలతో, మాయమాటలతో మోసగించే కూటమి అభ్యర్థులను తరిమికొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మల్లంగుంటలో ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి